ప్రజాశక్తి

మంగళవారం 31 డిసెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఇసుక అక్రమ తవ్వకాలను

ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం..

- రెవెన్యూ అధికారులకు కలెక్టర్ వెంకటమురళి హెచ్చరిక
- విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన చీరాల ఆర్ఐ, ఇద్దరు విఆర్వో సస్పెన్షన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



కలెక్టర్ వెంకటమురళి

ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపులు బాపట్ల జిల్లాలో జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆర్డిఓ లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా, తరలింపులపై ఆర్డీవోల తో సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపులు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీలు సమర్థంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా ఉండాలన్నారు. పట్టా భూములు, అసైన్డ్ భూములు, రైల్వే భూములు, చెరువు పోరంబోకు భూములలో ఇసుక తవ్వకాలకు బాపట్లలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అక్రమ లేఅవుట్ లు వేసినా సహించేది లేదన్నారు. చీరాల, వేటపాలెం తదితర మండలాలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన తహసిల్దార్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మీ డివిజన్ మొత్తం పూర్తిగా మీ ఆధీనంలో ఉండాలన్నారు. అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు.

ఆర్ఐ, విఆర్ఒల సస్పెన్షన్

విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన రెవిన్యూ అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. చీరాల తహశీల్దార్ కె.గోపికష్ణకు షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు. చీరాల మండలం, ఆర్ఐ కె.నాగకుమార్, అదే మండలంలో తోటవారిపాలెం విఆర్ఓ ఎస్.శివరామిరెడ్డి, బోయినవారిపాలెం విఆర్ఓ పి.తులసీరావు ను సస్పెండ్ చేశామని కలెక్టర్ తెలిపారు. అక్రమాలు జరుగుతుంటే పట్టించుకోకుండా ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్‌డిఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు

అంబేద్కర్‌ను దూషించడమంటే..

రాజ్యాంగాన్ని అవమానించడమే..

- అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- ప్రణాళికబద్ధంగా అంబేద్కరిజంపై దాడులు
- నిరసనలో వామపక్ష పార్టీల నేతల ధ్వజం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంబేద్కర్‌ను దూషించడం అంటే రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని వామ పక్ష పార్టీల నేతలు పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర నాయకులు ఎం.రమేష్, కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తోందన్నారు. ఒక నియంతృత్వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి జమిలి ఎన్నికల పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రమైన ప్రయత్నం చేస్తోందన్నారు. కార్పొరేట్ శక్తుల ఎజెండాను ముందుకు తీసుకొస్తుందని, అందులో భాగంగానే అంబేద్కర్‌ను అవమానిస్తూ మత ఎజెండాను ముందుకు తీసుకొచ్చిందన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాల్సిన ▶ 2లో

పకడ్బందీగా దేహదారుఢ్య పరీక్షలు

- దళారులు మాటలు నమ్మొద్దు
- ఈవెంట్లను పరిశీలించిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్‌పి దామోదర్

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పకడ్బందీగా దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారులు చెప్పే మాటలను నమ్మవద్దని ఆయన సూచించారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సోమవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు జిల్లా ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు చెందిన 5345 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనునట్లు తెలిపారు. అభ్యర్థుల దేహదారుఢ్య, పరుగు పరీక్షల వివరాలను సాంకేతిక పరిజ్ఞానంతో నమోదు చేసి భద్రపరస్తున్నట్లు, గ్రౌండ్ లో 50 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. ప్రతి విభాగం వద్ద తాను స్వయంగా పరిశీలించి ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. . ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా ల ఎంపిక ప్రక్రియను నిర్వహించి నట్లుగా పేర్కొన్నారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో, పారదర్శకంగా సీసీ కెమెరాల నిఘా లో, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, సాంకే తిక నిపుణుల సహకారంతో మొదటి రోజు ప్రశాంతంగా దేహదారుఢ్య పరీక్షలు పూర్తి చేశామన్నారు. తొలిరోజు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా 235 మంది అభ్యర్థులు బయోమెట్రిక్‌కు హాజరయ్యారన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ కల్పించే దళారీలు మాటలు నమ్మవద్దని జిల్లా ఎస్‌పి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతిభ ఆధారంగానే వస్తాయని అభ్యర్థులు తెలుసుకోవాలని, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని అడిగితే ఆ సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలన్నారు. వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి స్పష్టం చేశారు. ఈవెంట్స్‌లో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, పిటిసి డిఎస్‌పి లక్ష్మణ్ కుమార్, డిపిఒ ఏఒ రామ్మో హన్ రావు, ఐటి కోర్ సిఐ వి.సూర్యనారా యణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి క్యాలెండర్ ఎంతో ఉపయోగకరం

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన క్యాలెండర్ ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ కార్యాలయాల కోసం రూపొందించిన ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగులు అందరికీ మంచి ఉపయోగకరంగా క్యాలెండర్ ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, సహకార శాఖ అధికారి సిహెచ్ శాంసన్, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్‌బాబు, ఐసిడియస్ పీడీ ఉమా, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలను

ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించం..
- ఎస్పీ తుషార్‌డూడి

▲ 8లో

పెండింగ్ కేసులన్నీ పూర్తి చేయాలి: సిఐ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పోలీసు స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపై ఉందని కొండపి సిఐ జి సోమశేఖర్ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు కనిగిరి డిఎస్‌పి ఆదేశాలపై కొండపి సిఐ కొండపి పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్‌లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులు అన్నీ పూర్తి చేయాలని అని ఎస్ఐ, సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్టుకు పంపాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చెయ్యాలని అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్ఐ ప్రేమకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విలువలు కలిగిన పత్రిక 'ప్రజాశక్తి'

ప్రజాశక్తి-గిద్దలూరు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి విలువలతో కూడిన పత్రిక అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నా రు. ప్రజాశక్తి ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లా డారు. ప్రజలు బాగుపడా లనే లక్ష్యంతో వారిని చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగుతోందని కొనియాడారు. ప్రతి రాజకీయ పార్టీకి ఒక పత్రిక ఉన్న నేటి రోజుల్లో ప్రజాశక్తికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజాశక్తి దినపత్రికలో బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, అణగారిన వర్గాల కార్మికు లు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్లుగా తమ కథనాల ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తోందని, పాఠకులను ఆలోచింపచేసే విధంగా వార్తలు రాస్తోందని కొనియాడారు. ఇలాంటి పత్రికలకు ప్రజలే చేదోడువాదోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంది శ్రీనివా సులు, బోనేని వెంకటేశ్వర్లు, గోడి ఓబుల్‌రెడ్డి, లొక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను దూషించడమంటే.. రాజ్యాంగాన్ని అవమానించడమే..

(మొదటిపేజీ తరువాయి)

అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకుంటే భారత రాజ్యాంగానికి పాతర వేస్తూ నియంతత్వ పోకడలకు బిజెపి ఆజ్యం పోసే అవకాశం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పార్లమెంట్ లో అంబేద్కర్‌ను అవమానించారంటే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్లేనన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తాం, పున్ణసమీక్ష చేస్తామని బిజెపి ఏదైతే చెప్పిందో, అందులో భాగంగా అంబేద్కర్‌పై దురుద్దేశ పూర్వకంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు పెద్దఎత్తున జరుగుతూ ఉంటే ప్రధాని మోడీ నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. అమిత్‌షా మాటలకు మద్దతుగా ప్రధాని మోడీ పార్లమెంట్‌లో మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా అడుగులు వేస్తోందన్నారు. బిజెపి చేస్తున్న ఎత్తులను ప్రజలు అర్థం చేసుకొని తగు రీతిలో తిప్పికొట్టాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అని, అందులో భాగంగా వామపక్ష పార్టీలు ఇచ్చే ఆందోళనలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్) నాయకురాలు లలితకుమారి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మను వాద పార్టీలు 1947 స్వాతంత్ర్య పోరాటంలో సామ్రాజవాదులు బ్రిటిష్ వారికి తొత్తులుగా సావర్కర్ వంటి వారు వ్యవహరించిన తీరును ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యం విలువలు, హక్కులు లేకుండా చేయాలని దురుద్దేశంతోనే మనువాద సంస్కృతిని ప్రజల్లోకి చెప్పిస్తున్నారని, మత కలహాలు రేపటానికి, ఏకచత్రాధిపత్యంగా అధికారంలో ఉండటంలో ఎత్తుగడలో భాగంగానే అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమిత్‌షా ఆర్ఎస్ఎస్ మనస్తత్వానికి అనుగుణంగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచారన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మానవ హక్కులు, అణగారిన కులాలకు రిజర్వేషన్లు తీసుకురావడంతో రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ సిద్ధాంత పరంగా ద్వేషం, కోపం ఉన్నాయన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు బిజెపి కుట్రలను గ్రహించాలన్నారు. రానున్న కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే వామపక్ష ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, కంకణాలు ఆంజనేయులు, బి.రఘురాం, వి.బాలకోటయ్య, జయంత్‌బాబు, ఏవి పుల్లారావు, కంకణాల రమాదేవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, కె.వీరారెడ్డి, ఏం విజయ, ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, గద్దల బాలకోటయ్య, ఆర్ లక్ష్మి, యు ప్రకాష్‌రావు, ఎం సలార్, ఆదినారాయణ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ (ఎంఎల్) నాయకులు సాయన్న, కోటేశ్వరరావు, పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు బి.పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎల్.రాజశేఖర్, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-కొండపి

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్కిల్ హబ్ సెంటర్ కో-ఆర్డినేటర్ ఎం గోపికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ట్రైనింగ్ సెంటర్, స్కిల్ హబ్, కొండపిలో, డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెంట్ కోర్సు, ట్రైనింగ్ కోర్సులపై 3 నెలలపాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల యువకులు ఈ నెల 3వ తేదీలోపు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ట్రైనింగ్ సెంటర్, స్కిల్ హబ్ సెంటర్, కొండపిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. జనవరి 6వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు 8897964505 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

N THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION), BAPATLA.
I.P.No.14/2018

Between:
Meenuga Naresh ...Petitioner
V/s
Y.Bala Koteswara Rao and others ..Respondents.

To
9th Respondent - Gundreddy Santha Kumari, W/o Koti Reddy, R/o.H.No.1-70, Modukuru Post, TSunduru Mandal, Bapatla District.

పై నెంబరు పిటిషన్ లో మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిన తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున చివరిసారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టువారు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున ది.05-02-2025 వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీకు గల ఆక్షేపణలు చెప్పగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 05-02-2025 ఇట్లు
వాది తరుపు అడ్వకేటు
సి.రవికుమార్, అడ్వకేట్,
వివేకానంద కాలనీ, బాపట్ల.
సెల్ : **9346208137**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం: 24/2024
ఇన్
ఓ.ఎస్.నెం: 178/2012

బుర్రి చిన్న వెంకటేశ్వర్లు .. డి.హెచ్.ఆర్
వర్సెస్
పోలేపల్లి శరభయ్య వగైరాలు ..... జె.డి.ఆర్స్

టు,
జె.డి.ఆర్-1.
పోలేపల్లి శరభయ్య, తండ్రి: లింగమూర్తి
భగత్‌సింగ్ కాలనీ, జార్జి కాలేజి ఎదురు
మార్కాపురం, ప్రకాశం జిల్లా.
జె.డి.ఆర్-2.
పోలేపల్లి సత్యనారాయణమ్మ, భర్త: శరభయ్య
భగత్‌సింగ్ కాలనీ, జార్జి కాలేజి ఎదురు
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని డి.హెచ్.ఆర్ ఇ.పి. దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యము నిమిత్తం అండర్ ఆర్డర్ 21 రూల్ 22 సి.పి.సి. నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత ఈ పేపరు నోటీసు ద్వారా మీకు తెలియ జేయడమైనది ఏమనగా 09-01-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ జేసుకొనవలెను. లేని యెడల ఇ.పి. మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
షేక్ షహనాజ్‌బేగం
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
మార్కాపురం.

CHANGE OF NAME

I, **L SIREESHA** is legally wedded wife of No: **2609706A**, Rank: **HAV**, Name: **LOKAM RAMANJANEYULU,** presently residing of Cumbum Village & Post, Cumbum Mandal & Teshil, Prakasam District, Andhra Pradesh-523333. have changed my Name from **L SIREESHA** to **LOKAM SIREESHA** as per affidavit dated 28-12-2024 before public Notary, Giddalur.

నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 5/2024
ఇన్
ఓ.ఎస్. 389/2014

పఠాన్ ఉస్మాన్ ఖాన్ .... డి.హెచ్.ఆర్
వర్సెస్
కూనపులి రంగారావు చనిపోయినందున వారసులు
కూనపులి సావిత్రమ్మ వగైరా .... జె.డి.ఆర్స్

టు,
ఆర్-5).
కూనపులి సాగరిక, భర్త: లేట్ బాలగంగాధర్
కలుజువ్వలపాడు గ్రామం, తర్లుపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్ అగు కూనపులి రంగారావు (లేట్) గారి డెత్ బెనిఫిట్స్‌ను పై దావాలోని ఐ.ఎ. 1368/2014లో రూ. 1,02,700/-ను జప్తు చేయించి ఉండి సదరు రంగారావు గారి నుండి పై ఇ.పిలో జమ చేయించి కార్డు ద్వారా పొందుటకు పై ఇ.పి. దాఖలు చేసి ఉండగా, కార్డు వారు ఆర్-5 అగు మీరు హాజరగుటకు ఆక్షేపణలు తెలుపుకొనుటకు తేదీ 27-01-2025కు వాయిదా వేసియున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
సయ్యద్ అలిజహీర్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9490281499.**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 290/2024,
ఐ.ఎ. 291/2024
ఐ.ఎ. 292/2024
ఇన్
ఓ.ఎస్. 2/2023

గజ్జలకొండ వెంకటమ్మ మరియు ఒకరు
..... పిటీషనర్స్/వాదులు
వర్సెస్
పల్లంశెట్టి వెంకటసుబ్బమ్మ మరియు ఇతరులు
..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
ప్రపోజ్డ్ పార్టీ
ఆర్-14.
పగడాల సుజాత, భర్త: శ్రీను
తల్లి: సవరం పిచ్చమ్మ
నివాసం: తాళ్లపల్లి గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పిటీషనర్స్ పై నెంబరు దావా ఓ.ఎస్. 2/2023ని పై కోర్టు నందు దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా రెండవ ప్రతివాది చనిపోయినారు. కావున రెండవ ప్రతివాది వారసులు దావాలో చేర్చుట కొరకు ఐ.ఎ. 290/2024, ఐ.ఎ. 291/2024, ఐ.ఎ. 292/2024 అను పిటీషన్లు దాఖలు చేసి ఉన్నందున ఆ పిటీషన్‌లలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 06-01-2025కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్ : **9000450215.**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 293/2024,
ఐ.ఎ. 294/2024
ఐ.ఎ. 295/2024
ఇన్
ఓ.ఎస్. 2/2023

గజ్జలకొండ వెంకటమ్మ మరియు ఒకరు
..... పిటీషనర్స్/వాదులు
వర్సెస్
పల్లంశెట్టి వెంకటసుబ్బమ్మ మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
ప్రపోజ్డ్ పార్టీ
ఆర్-19.
గజ్జలకొండ వెంకటేశ్వరరావు, తండ్రి: లక్ష్మయ్య
నివాసం: డోర్ నెం: 1/59, మెయిన్ రోడ్డు,
కొమరోలు గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం
జిల్లా.

పిటీషనర్స్ పై నెంబరు దావా ఓ.ఎస్. 2/2023ని పై కోర్టు నందు దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా మూడవ ప్రతివాది చనిపోయినారు. కావున మూడవ ప్రతివాది వారసులు దావాలో చేర్చుట కొరకు ఐ.ఎ. 293/2024, ఐ.ఎ. 294/2024, ఐ.ఎ. 295/ 2024 అను పిటీషన్లు దాఖలు చేసి ఉన్నందున ఆ పిటీషన్‌లలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయ ములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 06-01-2025 కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్ : **9000450215.**

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్), బాపట్ల.
S.O.P.135/2024

మధ్యన:
1. పిట్ల కోటేశ్వరమ్మ భర్త లేట్ రామ్మూర్తిరెడ్డి అలియాస్ రామయ్య, వయస్సు 64 సం.లు.
2. పిట్ల లిఖితరెడ్డి, వయస్సు 12 సంఎలు.
3. పిట్ల వైష్ణవి, వయస్సు 10 సంఎలు.
(2 మరియు 3 వారలు మైనర్లు అయినందున గార్డియన్ 1వ వారు నాయనమ్మ పిట్ల కోటేశ్వరమ్మ డోరు నెం.5-3-32, యం.వి.రాజుపాలెం, కర్లపాలెం మండలం, బాపట్ల జిల్లా .....పిటీషనర్లు..

ఎదిరి

1. మచ్చ అలియాస్ అక్కల అలియాస్ రావి లక్ష్మిపార్వతి, భర్త సంజీవరెడ్డి, వయస్సు 35 సం.లు,మచ్చావారిపాలెం గ్రామము, బాపట్ల మండలం & జిల్లా.
2. రికార్డ్ ఆఫీసు, మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్, కేరాఫ్ 56, ఎ పి ఓ పిన్ - 900493
.... రెస్పాండెంట్లు.

పై నెంబరు పిటీషనర్లు పై కోర్టులో పిట్ల వెంకట తిరుపతిరెడ్డికి 1వ పిటీషనరు తల్లి అని, 2, 3 వారలు సంతానం. పిట్ల వెంకట తిరుపతిరెడ్డి ది. 24-8-2017వ తేదిన చనిపోయినందున అతని వారసలుగా వారసత్వ సర్టిఫికెట్టు కోరుచూ అతనికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అతని వారసులు అయిన పిటిషనర్లకు చెందవలెనని పరిహారం కోరుచూ పిటీషను దాఖలు చేయగా ఆ పిటీషను స్వీకరించి ఇంకా ఎవరికైనా అభ్యంతము ఉన్న, ఇంకా వారసులు ఎవరైనా ఉన్న వారి అభ్యంతరములు ది. 7-1-2025వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టుకు స్వయముగా గాని లేక వారి వకీలు ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలుపుకొనగలరు.లేని యెడల పైపిటీషన్‌ను కోర్టు వారు చట్ట ప్రకారం పరిశీలించగలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వు ప్రకారం //

వాయితా తేది :7-1-2025 ఇట్లు,
షేక్ జమ్మూద్ భాషా,
కె.రవి.
షేక్ మన్సూర్ అడ్వకేట్స్,
బాపట్ల

వెంకట నరసింహారావు సేవలు చిరస్మరణీయం

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పంగులూరు

తోట వెంకట నరసింహారావు సేవలు చిరసర్మణీయమని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల మరణించిన యుటిఎఫ్ మండల అధ్యక్షుడు తోట నరసింహారావు సంతాప సభ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేణింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంధి రెడ్డి శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ నరసింహారావు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, ఉపాధ్యాయ ఉద్యమానికి నాయకుడుగా ఉంటూ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకత్వంలో పనిచేస్తూ, ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. యుటిఎఫ్ సభ్యులు ఎవరు చనిపోయినా యుటిఎఫ్ కుటుంబం అండగా ఉంటుందన్నారు. కరోనా సమయంలో 30 మంది ఉపాధ్యాయులు మరణించారని వారికి కూడా సంక్షేమ నిధి నుంచి డబ్బులు అందజేశామని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా నాయకులుగా ఉండి ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని కాకినాడ ఐక్య ఉపాధ్యాయ మహాసభలో తీర్మానం చేయనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం నరసింహారావు కుటుంబానికి యుటిఎఫ్ సంక్షేమ నిధి నుంచి రూ.1,50,000 చెక్కును అందజేశారు. తొలుత నరసింహా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పూనాటి హరిబాబు, జిల్లా కార్యదర్శి యు. చెంచయ్య , సంక్షేమ పథకం కోశాధికారి ప్రసాద్, ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ హనుమంతరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, సిఐటియు మండల కార్యదర్శి జి. మల్లారెడ్డి, యుటిఎఫ్ ప్రస్తుత మండల అధ్యక్షులు బి. రవిచంద్ర, కార్యదర్శి బి. సుబ్బారావు, జన విజ్ఞాన వేదిక నాయకులు రంగా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చేబ్రోలు ఆదినారాయణ చౌదరి, శ్రీగిరి శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, జగన్నాథం బాబురావు, కందుల గంగాధరరావు, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షుడు టి వెంకట్రావు, జిల్లా నాయకులు కంకణాల శ్రీనివాసరావు, ప్రసాద్, వి. ఏడుకొండలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దారు సుబ్బారెడ్డి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

ప్రజాశక్తి 2025 నూతన క్యాలెండర్‌ను తహశీల్దారు జివి. సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల కోసం అన్నట్లుగా పనిచేస్తున్న ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మెహతాజ్, మండల సర్వేర్, ఆర్ఐ, విఆర్ఒలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి - రేపల్లె

2023-24 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్ బాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఏపీడీసువార్త రికార్డులు పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్లు, సూపర్ వైజర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శోభారాణి, ఎస్ఆర్‌పి చిరంజీవి, డిఆర్‌పిలు, ఏపీవో సుబ్బరాజు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అనగాని శివప్రసాద్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజాశక్తి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ టిడిపి నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజాశక్తి మహిళలకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా క్యాలెండర్‌ను రూపొందించడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజాశక్తి ఆవిష్కరణలు ప్రజలకు చైతన్య పూరితంగా, మార్గదర్శకంగాను ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి- అద్దంకి

మండల పరిధిలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మోడల్ టెస్టు పేపర్లు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో మలాది శ్రీనివాసరావు ఆర్థిక సాయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, యోగా గురువు శేషారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. నాగేశ్వరావు, విద్యా కమిటీ చైర్మెన్ భీమని కష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమేష్, వెంకటరావు, వెంకట లక్ష్మి దేవి, పద్మావతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మార్కాపురం

ఆర్‌టిసి అద్దె బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న వారంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది. మార్కాపురం డిపోకు చెందిన అద్దె బస్సు మార్కాపురం నుంచి ఒంగోలు వెళుతుండగా పట్టణ పరిధిలోని చెరువుకట్ట రోడ్డులో రక్షణగా ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్‌ను ఢీకొంది. బలంగా ఢీకొంటే బస్సు చెరువు ఆయకట్టులో పడిపోయేది. గ్రిల్స్ తగిలిన ఆగిపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మార్కాపురం డిపో మేనేజర్ ఎఎస్. నరసింహులు తక్షణమే స్పందించారు. డిపో నుంచి సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. మరో బస్సును ఏర్పాటు చేసి ప్రయాణిలకు ఒంగోలుకు తరలించారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు శ్మశాన వాటిక అభివద్ధికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలను విరాళాన్ని అందజేశారు. స్థానిక రోటరీ భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ మహాప్రస్థానం అభివద్ధి కమిటీ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తేళ్ల రమేష్ చంద్ర, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కొల్లా నరేంద్ర, కోటా శ్రీనివాసరావు, కోటా హరిబాబు, పోలిశెట్టి చంద్రశేఖర్, మహాప్రస్థానం అభివద్ధి కమిటీ సభ్యులు కఠారి సురేంద్ర, ఒగ్గిశెట్టి గోవిందరాజులు,ఒగ్గిశెట్టి నరసింహారావు, కష్ణంశెట్టి శ్రీనివాసరావు, రంగిశెట్టి ఆంజనేయులు, మంగళగిరి కోటేశ్వరరావు, తులసి శివనాగేశ్వరావు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అధికారులకు సూచనలు చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఇంకొల్లు

ప్రజాప్రతినిధులు తమ గ్రామాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పరిశీలిస్తూ సూచనలు చేయాలని ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బండారు అనూష అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ జెఇ ఆనంద్ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిమెంట్ రోడ్లు మరియు మురుకాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ కుమారి మాట్లాడుతూ నాగులు చెరువు అభివద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎఇ రామకష్ణ, వెలుగు ఎపిఒ అనురాధ, ఎపిఒ స్వర్ణ రేణుక, ఎఒ పి వేణుగోపాల్,ఇఒపిఆర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి, విద్యుత్ శాఖ, పశు వైద్య శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

సర్పంచి సంతకం ఫోర్జరీ చేసిన కార్యదర్శి

- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- విచారణకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -మార్టూరు

పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచి సంతకాన్ని ఫోర్జరీ చేసి రూ.2.48 లక్షల పంచాయతీ నిధులు డ్రా చేసేందుకు యత్నించాడు. ఈ ఘటనపై గ్రామ సర్పంచి జిల్లా కలెక్టర్ వెంకట మురళికి గ్రీవెన్స్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. మార్టూరు మండలం ఇసుక దర్శి అగ్రహారం స్పర్పంచి సత్తెనపల్లి నారా యణమ్మ సంతకాన్ని పంచాయతీ కార్యదర్శి జాగర్లమూడి సురేష్ బాబు ఫోర్జరీ చేసి రూ. 2.48 లక్షల నిధులను డ్రా చేసే ప్రయత్నం చేశాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న సర్పంచి నారాయణమ్మ జిల్లా కలెక్టర్ వెంకట మురళికి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసింది. స్పందించిన కలెక్టర్ ఈ ఘటనపై విచారణ జరపాలని డిపిఒ, మార్టూరు ఎంపిడిఒ శ్రీనివాసరావును ఆదేశించారు. మార్టూరు ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచి నారాయణమ్మ ఇఒఆర్‌డిఒ సుబ్బారావుకు జరిగిన ఘటనపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.



ఇఒఆర్‌డికి ఫిర్యాదు చేస్తున్న సర్పంచి



బహుమతి అందుకుంటున్న చంద్ర హాసిని

పావులూరి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి- ఇంకొల్లు

విజయవాడలో స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఏపీ సైన్స్ సిటీ మరియు భారతీయ విజ్ఞాన మండలి సంయుక్త ఆధ్వర్యంలో కౌశల్-2024 పోస్టర్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మండల పరిధిలోని పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చంద్రహాసిని పాల్గొని రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించింది. రూ.3వేల నగదు బహుమతిని అందుకుంది. రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిన చంద్రహసినిని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, కౌశల్ కోఆర్డినేటర్లు పూర్ణచంద్రరావు, భానుచంద్రమూర్తి తదితరులు అభినందించారు

17 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-అద్దంకి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ మరియు సాయిబాబా ఐటిఐ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు హెట్రో డ్రగ్స్, రవి లీల గ్రానైట్ లిమిటెడ్, కోల్గేట్ పాలమోలివే, ఎన్ఎస్ ఇన్వెస్‌మెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్ మేళాకు మొత్తం 37 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా అందులో 17 మంది కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి. ప్రణయ్ తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. బీరయ్య మాట్లాడుతూ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలు మరియు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నార. కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ ,స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ గోపీనాథ్ , ఇఎస్‌సి కోఆర్డినేటర్ శ్రీకాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి



పంగులూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

వామపక్షాల డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

భాతర రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరుస్తూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తూ సిపిఎం, సిపిఐ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ రెడ్ స్టార్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్ , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మనువాదులు, మనువాదులకు నాయకత్వం వహిస్తున్న అమిత్‌షా ఉద్దేశపూర్వకంగానే పార్లమెంట్ సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడి దేశ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు . అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టేందుకు మనువాదులు చేస్తున్న కుట్రలో భాగమే అంబేద్కర్‌ను అవమానపరిచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, నాయకుడు శ్రీధర్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కష్ణమోహన్, నాయకులు కె. శరత్, నూతలపాటి కోటేశ్వరావు, టి. సుభాషిణి, సిపిఐ రెడ్ స్టార్ పార్టీ నాయకుడు బాషా, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జె.కల్పన తదితరులు పాల్గొన్నారు.

చీరాల : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వామపక్షాలు, దళిత బహుజన ప్రజాసంఘల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం చీరాల ఏరియా కార్యదర్శి ఎన్. బాబూరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాక్షాత్తూ రాజ్యసభలో అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత,అవమాన పూరిత వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించడమేనని తెలిపారు. మనువాదం ఆలోచనతో నిండి ఉన్న అమిత్ షా ఆలోచనల నుంచి మనువాదులు మాటల తప్ప రాజ్యాంగబద్ధంగా మాట్లాడలేదని తెలిపారు. 75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చజరుగుతున్న సమయంలోనే అమిత్‌షా అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నలతోటి బాబూరావు, పి. కొండయ్య, బలహీన వర్గాల సమైక్య నాయకులు గోసాల ఆశీర్వాదం, సెవెన్ సామేలు, చేనేత సమాఖ్య రాష్ట్ర నాయకులు మాచర్ల మోహన్‌రావు, దళిత మహాసభ నాయకులు నూకతోటి బాబూరావు, బోయన మోషే, పియుసిఎల్ రాష్ట్ర నాయకులు దుడ్డు విజయ్‌సుందర్, కెవిపిస్ నాయకులు లింగం జయరాజు, డి. నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఐవి.ప్రసాద్, ఎం.అయ్యపరెడ్డి, ఏడుకొండలు, పట్టణ పౌర సంఘాల నాయకులు కిరణ్, ఏసుపాదం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు : అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సిపిఎం, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు టి.సురేష్, బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యవస్థలోనే ప్రధాన భాగమైన పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికై హోంమంత్రిగా రాజ్యాంగంపై ప్రమాణం చేసిన అమిత్‌షా అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని తెలిపారు. కూచిపూడి మోషే మాట్లాడుతూ అమిత్‌షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అమర్తలూరు రమేష్,ఎ. మధుబాబు ,సురేష్ కుమార్ పాల్గొన్నారు.

మార్టూరు : అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాట్లాడటం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పి తన రాజీనామా చేయాలని వామపక్షాలు,ప్రజా సంఘాలు, బహుజన మహాసభ రెడ్ స్టార్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అమిషాత్ వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక గన్నవరం సెంటర్ వద్ద నుంచి నాగరాజు పల్లి సెంటర్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కె.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపికి కేంద్రంలో పరిపాలించే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి.హనుమంతరావు వై.రాంబాబు, సూరిబాబు, ఇబ్రహీం, చిన్న మహమ్మద్ షఫీ, జన నాగేశ్వరరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు

అద్దంకి : అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా



రేపల్లెలో నిరసన తెలుపుతున్న నాయకులు

అభ్యుదయవాది డాక్టర్ యు. దేవపాలన మాట్లాడుతూ గౌరవప్రదమైన మంత్రిగా ఉన్న అమిత్ షా నిండు చట్టసభలో రాజ్యాంగాన్ని రాయడంలో ముఖ్య భూమిక పోషించిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖలు చేయడం దారుణమన్నారు.సిపిఎం పట్టణ కార్యదర్శి తంగరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో మూడవసారి అధికారాల్లో కొచ్చిన అనంతరం రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడిలో భాగంగానే అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు.ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బిజెపి కేంద్రంలో అమలు చేస్తుందన్నారు. సిపిఐ నాయకుడు కెఎల్‌డి. ప్రసాదు మాట్లాడుతూ దేశంలో లౌకికవాదాన్ని కాపాడాలన్నారు. చట్టసభల్లో చట్టాలు, రాజ్యాంగాన్ని అవమానించే విధంగా మాట్లాడిన అమీషాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకుడు జోసఫ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకుడు జ్యోతి రమేష్ బుద్ధిష్ట్, తాళ్లూరి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరుతూ వామపక్షాలు నిరసన నిర్వహించారు. చెరుకుపల్లి ప్రధాన సెంటర్ నుంచి రెవెన్యూ ార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య్ర కమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు, పాల్గొన్నారు.

భట్టిప్రోలు : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల అమిత్‌షా చేసి వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు, సిపిఎం నాయకుడు జి. సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను సమర్థిస్తున్న నరేంద్ర మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

వేమూరు : అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖలను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బి. అగస్టీన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల మనోభావాలను కించపరిచారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ, పి. మనోజ్, బి. నాగ మల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ, గుంటూరు దానియేలు, శంకరరావు, సిపిఐ నాయకులు బండారు శ్రీనివాసరావు, గొట్టుముక్కల బాలాజీ, ఏఐవైఎఫ్ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల : అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసి అనుచిత వ్యాఖ్య లకు ఖండిస్తూ రావినూతల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారా పదవులను చేపట్టి ఆయన్నే తూలనాడటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి పూర్వ గౌరవాధ్యక్షుడు బొంతు దశరథ, వై.రవీంద్రబాబు, ఎం. సత్యమూర్తి ,ఎం .పెద్ద సుబ్బారావు, స్థానికులు పాల్గొన్నారు.

ముండ్లమూరు : రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమత్రి అమిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల పరిధిలోని ముండ్లమూరు, మారెళ్ల గ్రామాల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలన్నారు. 75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఇది అంబేద్కర్ ఒక్కరినే అవమాన నించడం కాదని మన దేశంలోని ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని యావత్తు ప్రజలందరిని అవమానించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం హనుమంతరావు, మీరావలి, ఎర్రయ్య, రామాంజి తదితరులు పాల్గొన్నారు

పంగులూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే తనపదవికి రాజీనామా చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, అంబేద్కర్ యూత్ సభ్యులు నిరసన తెలిపారు. అమిత్‌షా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు, రాయిని



బాపట్లలో మాట్లాడుతున్న సిహెచ్.గంగయ్య

వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బొల్లా నరేంద్ర మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించడం అంటే భారతజాతి మొత్తాన్ని అవమానించడమేనని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అవహేళన చేయటమేనని పేర్కొవన్నారు. బాధ్య తాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. వెంటనే అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలపనేని సుబ్బారావు, పోతుగంటి ఆదామ్ సాహెబ్, అంబేద్కర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొలసనకోట నాని, యూత్ ట్రెజరర్ నూతలపాటి సందీప్, సభ్యులు మర్రిశ్రీను, కీర్తిపాటి విజయ్, కంకణాల విజయ్, కంకణాల వీరనాగు, పైడి సునీల్, నూతలపాటి రవితేజ, జజ్జర కష్ణ, బొల్లా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల కేంద్ర హోంమంత్రి



ముండ్లమూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఎం రేపల్లె పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అమిత్‌షాను కేంద్రమంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ అహంకారపూరిత, అవమాన పూరిత వ్యాఖ్యలు చేయటం దారుణమన్నారు. ఇవి భారత రాజ్యాంగాన్ని తక్కువ చేయటానికి, విస్మరించటానికి, కుట్ర పూరిత వ్యాఖ్యలని తెలిపారు. కేంద్రం మంత్రివర్గం నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. 75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. .ఇది అంబేద్కర్ ఒక్కరినే అవమాన నించడం కాదని మన దేశంలోని ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని యావత్తు ప్రజలందరిని అవమానించడమేనని తెలిపారు. అమిత్‌షా తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,జై భీమ్ పార్టీ, ప్రజాసంఘాల నేతలు కె.ఆశీర్వాదం, కె.రమేష్, జె.ధర్మరాజు, జి.కష్ణప్రసాద్, కర్ర.బాబూరావు, వెంకట్రావు, సుబ్బారావు, వై.నవీన్, యు.రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



అద్దంకిలో నిరసన తెలుపుతున్న నాయకులు



భట్టిప్రోలులో నిరసన తెలుపుతున్న నాయకులు



చీరాలలో నిరసన తెలుపుతున్న నాయకులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సోమవారం ఆవిష్కరించారు. బాపట్ల జిల్లాలోనే మేటి దినపత్రికగా ప్రజాశక్తి నిలవాలని ఆయన ఆకాంక్షించారు.



చిన్నారులకు పిజ్జాలు అందజేస్తున్న అనిషాలక్ష్మి, తనూజలక్ష్మి

చిన్నారులకు చలికోట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నూతన సంవత్సరం సందర్భంగా డి.జె.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు నగరంలోని ప్రభుత్వ బధిరుల పాఠశాల, బాలసదన్‌లో చిన్నపిల్లలకు అవసరమైన పలకలు, చలికోట్లు, వాటర్ బాటిల్స్, ఇండోర్ గేమ్స్ ఐటమ్స్, పిజ్జాలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దామచర్ల నాగసత్యలత, దామచర్ల అనిషాలక్ష్మీ, దామచర్ల తనూజలక్ష్మీ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు తనిఖీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని పలు గ్రామాల్లో గత సంవత్సరం రైతు సేవ కేంద్రాల నుండి గ్రూపుల ద్వారా ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు తీసుకున్న అన్ని గ్రూపులను సోమవారం విచారణ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు కె బాలాజీనాయక్ విచారించారు. వాటిని వాడుకునే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెక్నికల్ ఏవో శ్రీనివాసరావు నాయక్, పుల్లలచెరువు వ్యవసాయ అధికారి మాల్యాద్రి, విఏఏ సురేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్చాలి: ఎంపిడిఒ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

బడి మానేసిన పిల్లలను బడిలో చేర్చాలని ఎంపీడీవో వసంతరావు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బడి మానేసిన పిల్లలు, 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల కిషోర్ బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి మానేసిన పిల్లలు మరలా వారు చదువుకునే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివలక్ష్మి, ఆర్ నరసింహస్వామి ఈవోపిఆర్‌డి యలకా శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వంతో భరోసా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా లభిస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు చీదేళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీదేళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రూ.100 సభ్యత్వ రుసుంతో కార్యకర్తతో పాటు వారి కుటుంబానికి భరోసా, భద్రత ఉంటుందని చెప్పారు. సభ్యత్వ నమోదును అత్యధికంగా చేసి, జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. గతంలో ప్రమాద బీమా రూ.2 లక్షలు ఉండేదని, అయితే దానిని రూ.5 లక్షలకు పెంచారని వెల్లడించారు. ప్రమాదవశాత్తు మరణిస్తే తక్షణం మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందించడంతో పాటు కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. నమ్మిన వారికి అండగా ఉండే విధంగా మంత్రి నారా లోకేష్ చొరవ చూపారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్రం ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య, నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, షేక్ మస్తాన్‌వలి, చీదెళ్ల సుబ్బారావు, ఆతుకూరి క్రిష్టయ్య, చేదూరి కిశోర్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి..

ఆర్థిక పరిపుష్టిపై దృష్టి సారించాలి

టిజెపిఎస్‌పిజి కళాశాల ఆచార్యులు డాక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యార్థి దశ నుంచి ఆర్థిక పరిపుష్టిపై దృష్టి సారించాలని గుంటూరులోని టిజెపిఎస్‌పిజి కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో బీకాం, బిఎస్‌సి విద్యార్థులకు జరిగిన 'స్మార్ట్ ఇన్వెస్టర్' ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన సోమవారం జరిగింది. సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. మొబైల్ ఫోన్, సాంకేతిక జరిజ్ఞానం విస్తృతంగా వినియోగిస్తున్న ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, క్యాంపస్-



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషుకుమార్, కళాశాల ఇన్‌చార్జి డాక్టర్ పి.ఆర్.కె.ప్రసాద్, బిసిఇడి సమన్వయకర్త ఎంవి రాఘవేంద్ర, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు పిసిహెచ్ మురళి, కామర్స్ హెచ్‌ఒడి పి.బాబు, ఉపన్యాసకులు ఓ.ఏడుకొండలు, కెమిస్ట్రీ విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె.సాయి పాల్గొన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి

ఎంపిడిఒ బండారు శ్రీనివాసులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్యకరమైన భావితరాన్ని, సమాజాన్ని అందివ్వగలుగుతారని ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కిశోర వికాసం'పై సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలుగుతూ విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ ఉన్న వారి ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ వయస్సు బాలికలకు శారీరక, మానసిక స్థితిపై ఖచ్చితంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం గ్రామస్థాయిలో మనకు చేరువలో ఉన్న మహిళా పోలీసు, ఐసీడీఎస్ శాఖకు సంబంధించిన కౌన్సిలర్లు ఆ ప్రాంతంలోని కిశోర బాలికలతో ఒక గ్రూపు తయారు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పి.ఆంజనేయులు, వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటానాయక్, సీడీపీవో ఎం పద్మావతి, సూపర్ వైజర్లు ఏ పద్మజ, కెవి సుబ్బమ్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియబాబు, మహలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మద్దిపాడు

ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గల ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో సోమవారం ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మద్దిపాడు మండల అధ్యక్షులు జయంత్‌బాబు, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, టిడిపి లింగంగుంట నాయకులు నల్లూరి నరసింహారావు, నాయకులు రెబవరపు ప్రభాకర్, కావూరి విజయరాజు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న మారెళ్ల సుబ్బారావు

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అన్నాబత్తిన వెంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రభాకరరావు ఘనశ్యామ్ వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో అనాథలకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ కన్వీనర్ మారెళ్ళ సుబ్బారావు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, పెద్దిశెట్టి శ్రీహరి, అన్నాబత్తిన కళ్యాణకష్ణ, ఇందు హాసిని, శ్రీను, దత్తు, కుర్రా ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ పట్ల

అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

అంబేద్కర్ పట్ల అవమానకర పద్ధతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, ఎస్‌డి.హనీఫ్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రమానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ పట్ల మతోన్మాద వైఖరిని ప్రదర్శిస్తూ అమిత్ షా మాట్లాడడం అత్యంత హేయమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌డి మౌలాలి మాట్లాడుతూ ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఉద్యమాలు చేసి.. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి పీసీ కేశవరావు, జిపి రామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సిపిఐ సయ్యద్ యాసిన్, సిపిఎం నాయకులు ఆర్ మాలకొండయ్య, బడుగు వెంకటేశ్వర్లు, కే మాల్యాద్రి, ఎస్కె బషీర, ఆర్ శివ, ఎన్.శ్రీను, కె.వి.పిచ్చయ్య, పాండు, ఎన్.రవణమ్మ, ఏడుకొండలు, పి నరేంద్ర, రమణమ్మ, సిపిఐ నాయకులు సుబ్బారావు, జి.బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యానించిన



కనిగిరిలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్‌లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫీ, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, డి శ్రీను, సిపిఐ నాయకులు షేక్ ఖాశిం, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, సిపిఐ ఎంఎల్ నాయకులు వెంకటరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఏనుగుల సురేష్‌కుమార్, పి రూబెన్, జవ్వాజి రాజు, కాశయ్య, జె నాగరాజు, షేక్ నన్నేషా, మల్లికార్జున, జె నాగయ్య, సిపిఐ నాయకులు కాశయ్య ఎంపీజే నాయకులు మీరావలి తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో నిరసనలో పాల్గొన్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించాలని వినతి



తహశీల్దార్‌కు తమ సమస్యలు వివరిస్తున్న ఎస్సీ కాలనీ మహిళలు

ప్రజాశక్తి - సిఎస్ పురం

తమ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ కాలనీ వాసులు తహశీల్దార్ మంజునాథరెడ్డిని సోమవారం కోరారు. మండలంలోని వి బైలు గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మ్యూటేషన్ రీ సర్వే మెంట్ భూ సర్వే తదితర దరఖాస్తులు రైతులు అందజేశారు. మొత్తం 45 ధరఖాస్తులు వచ్చినట్లు తాశీల్దార్ తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు తమ సమస్యలు మొరపెట్టుకున్నారు. చాలా కాలం నుండి తమ భూములకు హద్దులు లేకపోవడంతో ఇంతవరకు ఎంతో మంది అధికారులకు విన్నవించుకున్న ప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. తమ పొలాన్ని సర్వే చేసి హద్దులు చూపించి ఆన్‌లైన్ చేయాలని కోరారు. గ్రామంలోని దరఖాస్తులన్నిటిని పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దుద్దాల వెంగళరావు, మాజీ సర్పంచులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, సారె వెంకటసుబ్బయ్య, మళ్లీ నరసింహులు, బత్తుల శ్రీనివాసులు, గ్రామ పెద్దలు జమకాల పెద్దహుసేనయ్య, బసివి వెంకటసుబ్బయ్య, నీటి సంఘం చైర్మన్ దేవిశెట్టి నారాయణ, పలువు రైతులు పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఒ కొండారెడ్డి

ప్రజాశక్తి - సిఎస్ పురం

ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని సి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను ఆయన సోమవారం పరిశీలించారు. చింతపూడి, కోమటి గుంట్ల, సి నాగులవరం ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరితోనూ వారి తల్లిదండ్రులతో ప్రధానమంత్రి పరీక్షపే చర్చ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు. కుమారి, కిరణ్, రవీంద్ర పాల్గొన్నారు.

పశుపోషకులకు గోకులం షెడ్లు ఉపయోగకరం



కె అగ్రహారంలోని గోకులం షెడ్డును పరిశీలిస్తున్న ఎపిడి రాజారావు

ప్రజాశక్తి - సిఎస్ పురం

ప్రభుత్వం పశుపోషకులను దృష్టిలో ఉంచుకొని ప్రతి పంచాయతీకి గోకులం షెడ్లను మంజూరు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం ఎపిడి రాజారావు సోమవారం తెలిపారు. మండలంలోని కె అగ్రహారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్‌ను ఆయన సోమవారం పరిశీలించారు. గుంతలు తీసే విధానాన్ని పరీక్షించారు. షెడ్ల నిర్మాణంలో ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లయితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ లోపించకూడదన్నారు. మండలంలో గోకులం షెడ్లను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఇసి రత్నబాబు, టిఎలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

సూర్యఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలి



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఈఈ పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తాళ్ళూరు

ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నాగంబట్లపాలెంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ఉపయోగాల గురించి ఆయన వివరించారు. ఒక యూనిట్‌కు రూ.30వేలు సబ్సిడీ వస్తుందని, రెండు యూనిట్లకు రూ.60వేలు, మూడు యూనిట్లకు రూ.78వేలు సబ్సిడీ వస్తుందని వివరించారు. మొదటి కోటి మందికి ఈ సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. దీనిని ముందుగా దరఖాస్తులు చేసుకున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో డిఇ కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, లైన్ఇన్‌స్పెక్టర్ కాంతారావు, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దర్శి

ప్రజాశక్తి క్యాలెండర్‌ను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, తెలుగుదేశం కురిచేడు మండల అధ్యక్షుడు నెమిలయ్య సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్ పురం

సిఎస్ పురంలోని పాములవారి కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఉషా రాజ్యలక్ష్మి పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. రెండు నెలలుగా విద్యుత్ దీపాలు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోలేదని కాలనీకి చెందిన పి నరసింహులు, పి తిరుపతమ్మ వాపోయారు. కాలనీలో చిల్ల చెట్లు ఉండటం వల్ల రాత్రిపూట విష సర్పాలు సంచరిస్తున్నాయని అన్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.



దివ్యాంగ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాతలు

ప్లేట్లు, లంచ్ బాక్స్‌లు పంపిణీ

ప్రజాశక్తి - సిఎస్ పురం

స్థానిక భవిత సెంటర్‌లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, సిఎస్ పురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా భోజనం ప్లేట్లు, లంచ్ బాక్స్‌లు, పండ్లు సోమవారం పంపిణీ చేశారు. యుటిఎఫ్ మండల నాయకులు ఇర్ల కొండయ్య, ఆయన సతీమణి శైలజ తమ ఆర్థిక సహాయంతో కొండయ్య తల్లిదండ్రులు తిరుపాలయ్య, సాలమ్మల జ్ఞాపకార్థం పంపిణీ చేశారు.

2న మండల స్థాయి శిక్షణ

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీలకు జనవరి 2న శిక్షణ తరగతులు సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఇఒ రాజాల కొండారెడ్డి తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ కమిటీ చైర్మన్‌లు శిక్షణకు హాజరు కావాలని అన్నారు. పాఠశాల నిర్వహణతోపాటు పిల్లల డ్రాపౌట్స్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు శిక్షణలో వివరిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో ఎస్ఎంసి శిక్షణా తరగతులు 4న నిర్వహించినట్లు ఆయన తెలిపారు.



మోడల్ పేపర్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్ పురం

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ అందిస్తున్న మోడల్ పేపర్లు ఎంతో ఉపయోగకరమైనవని అంభవరం, డిజిపేట ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ హనుమంతరావు, ఇ చాంద్‌బాషా అన్నారు. బత్తుల గంగాధర్ ఆర్థిక సహాయంతో అంభవరం హైస్కూల్‌కు చెందిన 34మంది విద్యార్థులకు, డిజిపేట హైస్కూల్‌కు చెందిన 38మంది విద్యార్థులకు కటకం వెంకట సత్యనారాయణ ఆర్థిక సహాయంతో మోడల్ పేపర్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా, యుటిఎఫ్ నాయకులు జె వెంకటరావు, ఎస్‌కె చాంద్‌బాషా, జి వేమనారాయణ, వి సాంబశివరావు, పి రమణయ్య, ఎన్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య

ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-దర్శి

కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని స్థానిక నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ పట్టణంలోని వార్డుల్లో సమస్యలు ఉంటే పరిష్కరించడానికి వనరుల అవకాశాన్ని బట్టి చేస్తామని అన్నారు. అత్యవసరంగా ఏవైనా డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ వంటివి ముందు చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా గతంలో చేసిన కొన్ని తీర్మానాలను కౌన్సిలర్లు ప్రతిపాదించినట్లు కమిషనర్ వై మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

11 మందికి ఉద్యోగ అవకాశం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. జాబ్‌మేళాలో ఎస్‌బిఐ క్రెడిట్ కార్డులు, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, హెటెరో డ్రగ్స్‌లలో ఉద్యోగాల కోసం 35 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకున్నారు. వీరిలో 11 మంది నిరుద్యోగ యుకులు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ ఉద్యోగ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువతను ప్రశంసించారు. ఎంపికైన యువతను అభినందించారు. కార్యక్రమంలో స్కిల్‌హబ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎస్ రమేష్, కాలేజ్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ నగేష్, స్కిల్‌హబ్ అసిస్టెంట్ శివ పాల్గొన్నారు.

'సెయింట్ ఆన్స్'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో వర్చువల్ ప్రాంగణ ఎంపికలు సోమవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్టారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. 2025 సంవత్సరం ఇంజినీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు వర్చువల్ విధానంలో ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ప్రాంగణ ఎంపికలలో 103 మంది విద్యార్థులు సదర్‌ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ ఎంపికైనట్లు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. సిఎస్ఇ విభాగం నుంచి 31మంది, ఇసిఇ విభాగం నుంచి 34 మంది, ఇఇఇ విభాగం నుంచి నలుగురు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుంచి ఐదుగురు, ఎఐఎంఎల్ విభాగం నుంచి19 మంది, సైబర్ సెక్యూరిటీ విభాగం నుంచి ఇద్దరు, డెటా సైన్స్ విభాగం నుంచి ఆరుగురు, ఐటి విభాగం నుంచి ఇద్దరు ఎంపికైనట్లు ఆయన తెలిపారు


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు రూ..2.40 లక్షల వార్షిక వేతనం ఇతర అలవెన్సులు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ బాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నూతలపాటి పూర్ణచంద్ర రావు తెలిపారు. ప్రాంగణం ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులను అక్రిడిటేషన్స్ డైరక్టర్ సి.సుబ్బారావు, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆర్‌వి. రమణ మూర్తి, సిఎస్ఇ విభాగాధిపతి పి.హరిణి, ఇసిఇ విభాగాధిపతి డి. రాజేంద్ర ప్రసాద్, ఇఇఇ విభాగాధిపతి కె.అనిల్ కుమార్ , సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి. కిరణ్ కుమార్, ఎఐఎంఎల్ విభాగాధిపతి సి. హరి కిషన్, ఐటి విభాగాధిపతి ఎస్. ఇంద్రనీల్, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ఎం. రమేష్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ శ్రీచరణ్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజాశక్తి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దారు శ్రీచరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, ఎంఇఒ గంగాధర్ రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-వేమూరు

భట్టిప్రోలు మండలం, రాచూరు గ్రామానికి చెందిన రావూరి పద్మజ, వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన ప్రసాదం నాగ మల్లేశ్వరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నగదు మంజూరైంది. ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా బాధితులకు సోమవారం చెక్కులు అందజేశారు. రావూరి పద్మజకు రూ.1,00,555 ,ప్రసాదం నాగమల్లేశ్వరి కి రూ.45,350 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న మురళీమోహన్

సైన్సు ఎగ్జిబిషన్

ప్రజాశక్తి- భట్టిప్రోలు

స్థానిక టిఎం.రావు ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ సోమవారం నిర్వహించారు. సిపిఎస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు గుర్రం మురళీమోహన్ సైన్సు ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ పిలుపుమేరకు పాఠశాల స్థాయిలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ ఎగ్జిబిషన్ దోహదం చేస్తుందన్నారు.విద్యార్థులు చేస్తూ నేర్చుకోవడం వల్ల అవగాహన శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.రామకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, ఉమామహేశ్వరరావు ,మురళీధర్ రావు ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తుమ్మ శ్రీనివాసరెడ్డికి అథ్లెటిక్స్, లాంగ్‌జంప్‌లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించారు. 60 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన పోటీలలో శ్రీనివాసరెడ్డి బంగారు పతకాలు సాధించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి లలిత కుమారి ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని దశ్శాలువాలతో సోమవారం సత్కరించారు. జాతీయస్థాయిలో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో నిర్వహించనున్న పోటీలకు శ్రీనివాస్ రెడ్డి అర్హత సాధించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ, ఎంఇఒ నీలం దేవరాజ్, ఎఒ జలజ, ఎపిఎం శ్రీమన్నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివరామకష్ణ, నాయకులు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - పంగులూరు

రేషన్ సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దారు సింగారావు రేషన్ డీలర్లకు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో డీలర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతినెల 15 లోపు డీలర్లు డిడిలు కట్టాలన్నారు. అలా కట్టకపోతే రేషన్ సరైన సమయానికి రాదని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీ ఉదయం 6:30 గంటలకల్లా రేషన్ పంపిణీ ప్రారంభం కావాలన్నారు. వినియోగదారులకు రేషన్ సకాలంలో అందించాల్సిన బాధ్యత డీలర్ల దేనిని తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది డీలర్లు మాట్లాడుతూ బయోమెట్రిక్ వేయటానికి రెండో వ్యక్తికి నామినీగా అనుమతి ఇవ్వాలని కోరారు. రెండో వ్యక్తి కనబడక పోవడం వల్ల కొన్నిసార్లు బయోమెట్రిక్ వేయాలంటే ఇబ్బంది అవుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో రేషన్ పంపిణీ చేయడానికి సరుకులు రావటం లేదని తెలిపారు. అద్దంకి పాయింట్ వద్ద ఆలస్యం జరుగుతుందని తెలిపారు. దీంతో రెండోసారి వెళ్లి బయోమెట్రిక్ వేయాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు ఈ విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దారు సింగారావు


మాట్లాడుతున్న తహశీల్దారు రవికుమార్

పూనూరులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి -యుద్ధనపూడి

మండల పరిధిలోని పూనూరు గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందజేసి పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి విష్ణు, మండల సర్వేయర్ సాంబశివరావు, విఆర్ఒ వసంతరావు, గ్రామ నాయకుడు బి. సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - చీరాల

న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయవాదులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై రోజుకి ఏదో ఒక చోట దాడులు జరుగుతున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా పోలీస్ స్టేషన్ న్యాయవాది మృతి చెందిన ఘటన, మరోచోట న్యాయవాది చొక్కా కాలర్ పట్టుకుని సిఐ లాక్కొని వెళ్లిన ఘటనలను చీరాల బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -భట్టిప్రోలు

ప్రజాశక్తి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దారు మేక శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ నేడు జర్నలిజంలో సామాజిక స్పహ, సేవా తత్పరత తగ్గి పోతుందన్నారు. ఇలాంటి తరుణంలో నిజాయితీగా నిర్భయంగా ప్రజాశక్తిలో వార్తలు ప్రచురితం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్య పెంపుతో ఉన్నతంగా రాణింపు

ప్రజాశక్తి-మార్టూరు

విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాలలోనూ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాజా అనిరుద్ తెలిపారు. మండల పరిధిలోని ద్రోణాదుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై సోమవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా అనిరుద్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి వినయంతో కూడిన విద్య, సంస్కారం ఎంతో అవసరమని తెలిపారు. నైపుణ్యాలను పెంపొందించుకోవడం కూడా అంతే అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైద్యనిపుణులు డాక్టర్ రాజా అనిరుద్

నూతన సంవత్సర వేడుకలను

ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించం..

- ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సైలెన్సర్ లేకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులు సష్టిస్తూ ఇతరులకు ఇబ్బందికరంగా ద్విచక్రవాహనాలు నడిపితే సదరు వాహనం సీజ్ చేస్తామని ఎస్పీ తుషార్‌డూడి యువకులను హెచ్చరించారు. డిసెంబర్ 31న రాత్రి జరుపుకొనే నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని, ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని యువతకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన, మైనర్లు వాహనాలు నడిపిన, అతివేగంగా నిర్లక్ష్యంగా, రణగొణ ధ్వనులు సష్టిస్తూ వాహనాలు నడిపిన వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారిపై కేసులు నమోదు చేసి సంబంధిత కోర్టులలో హాజరుపరిచి భారీ మొత్తంలో జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుంపులు,గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించినా, మహిళలు, యువతులను వేధించినా, ఈవ్‌టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. బహిరంగ పార్టీలు నిర్వహించడం, నృత్యాలు చేయడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం, బాణాసంచా కాలుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం దుకాణాలు, బార్లపైన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో డిసెంబరు 31న అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై, వీధులలో తిరగరాదన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా డిసెంబర్ 31 రాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. ముఖ్యమైన కూడళ్లలో పికెట్స్ ఏర్పాటుచేసుకొని వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాలలో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు. యువత చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగుపెడతారో లేదా నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యంతో అడుగుపెడతారో అనేది దష్టిలో ఉంచుకొని వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావా దేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 40 మంది తమ అర్జీలు అందించారు. కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి. ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఒ వెంకటేశ్వర్లుకి అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా వైద్య. ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ టి.వెంకటేశ్వర్లును విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. స్థానిక డిఎంహెచ్‌ఒ ఛాంబర్‌లో సోమవారం డాక్టర్ టి.వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. డిఎంహెచ్‌ఒను కలిసిన వారిలో గుడ్లూరు వాసి అద్దంకి అజయ్, యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుతారం శ్రీను, పొన్నపల్లి బ్రహ్మానందం, ఫణిదపు సుధాకర్, సుతారం సుధ ఉన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంతనూలపాడు శాసనసభ్యులు బిఎన్.విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి చీమకుర్తి మండల నాయకులు ఎడ్లపల్లి రామబ్రహ్మం, మన్నం ప్రసాదు, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు,రావిపాటి రాంబాబు, సూరంపల్లి హనుమంతరావు, కూడల ఏడుకొండలు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, కె రాజశేఖర్, కట్టా సాంబశివరావు పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించడంలో

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కలెక్టర్ వెంకట మురళి



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలు వచ్చిన అర్జీలపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన అన్నారు. వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలపై పత్రికల్లో వచ్చిన వార్తలకు తీసుకున్న చర్యలపై నివేదికలను ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొల్లూరు మండలం లోని లంక గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు సౌకర్యాలు లేవని ప్రజలు జిల్లా కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాపంచాయతీ అధికారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు పరిశీలించి సంబంధిత పనులు చేపడానికి అవసరమైన ప్రతిపాదన తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార యాత్రను జయప్రదం చేయండి: యుటిఎఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార యాత్రను జిల్లాలో జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి.వీరాంజనేయులు కోరారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా సంఘం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 26 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్రను నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రచార యాత్ర ఈనెల 30వ సాయంత్రానికి కనిగిరి పట్టణానికి చేరుకుంటుందన్నారు. 31 ఉదయం 7 గంటలకు కనిగిరి పట్టణంలో ప్రారంభమయ్యే ప్రచార యాత్ర, 10.30 గంటలకు బి.పేట, 12.30 గంటలకు మార్కాపురం, 1.30 గంటలకు పొదిలి, సాయంత్రం 4.30 గంటలకు ఒంగోలు చేరుకుంటుందన్నారు. మొత్తం 216 కిలోమీటర్లు, 5 సెంటర్ల నుంచి జిల్లా కేంద్రానికి ఈ ప్రచార యాత్ర వస్తుందన్నారు. ఆయా సెంటర్లలో యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు భారీగా పాల్గొని ప్రచార యాత్ర జయప్రదం చేయాలన్నారు. ఆయా సెంటర్లలో యుటిఎఫ్ జండా ఆవిష్కరణ చేయాలన్నారు ఈ ప్రచార యాత్రకు జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ రవి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి 2025 క్యాలెండర్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆవిష్కరించారు. సోమవారం ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ వాస్తవాలకు ప్రతిరూపంగా ప్రజాశక్తి నిలుస్తుందని, ఆకర్షణీయంగా క్యాలెండర్‌ను రూపొందించారని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి బ్రహ్మం పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

డీఎస్పీ నాగరాజు



మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

నేరాలను నియంత్రించేందుకు మండలం లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు మార్కా పురం డిఎస్పీ డాక్టర్ యు నాగరాజు తెలిపారు. మండల కేంద్రమైన పుల్లల చెరువులోని పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం తనిఖీ నిర్వహిం చారు. స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో అల్లర్లు, దొంగతనాలు లాంటి వాటిని నిరోధించేందుకు గ్రామస్తుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలతో మమేకం కావాలన్నారు. పోలీసులు కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో మొక్కలను నాటారు. మండలంలో ఏర్పాటు చేసిన 45 సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులపై సురక్షిత ప్రయాణమే లక్ష్యం

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రహదారులపై ప్రజలు సురక్షితంగా ప్రయాణించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంపై రోడ్లు, భవనాలుశాఖ అధికారులు, గుత్తేదారులతో సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చే ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు, గుత్తేదారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పనులు ప్రారంభం కానీ ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. జనవరి 15వ తేదీలోగా పనులు పూర్తి కాకపోతే నోటీసులు ఇవ్వాలన్నారు. కంకర తరలించే సమయంలో మైన్స్ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారని, తదుపరి ఆర్ అండ్ బి అధికారులకు అదే వాహనానికి పన్నులు చెల్లించాల్సి వస్తుందని గుత్తేదారులు కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సమస్యను తక్షణమే పరిష్కరిస్తున్న నేపథ్యంలో జనవరి 30వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. అప్పటికి చేయకపోతే గుత్తేదారుల ఒప్పందాలు పూర్తిగా రద్దు చేయాలని స్పష్టం చేశారు. పాత పద్ధతిలో మాదిరిగా పనిచేస్తే సహించేది లేదన్నారు. బాపట్ల జిల్లాలోని రాష్ట్రీయ రహదారులపై 22 పనులు మంజూరు కాగా, 159 కిలోమీటర్ల మేర పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం రూ.5.35 కోట్ల నిధులు వచ్చాయన్నారు. కేవలం 73 కిలోమీటర్ల మేర 9 పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులపై మొత్తం 584 కిలోమీటర్ల మేర మరమత్తులు చేపట్టాల్సి అండగా 101 పనులుగా విభజించినట్లు తెలిపారు. ఇందుకు రూ.27.92 కోట్లు నిధులు వచ్చాయన్నారు. ఒప్పందాల గడువు సమీపిస్తున్నప్పటికీ ప్రస్తుతం 224 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయడంపై ఆరా తీశారు. నిధులు పుష్కలంగా ఇచ్చినప్పటికీ పనులు జరగక పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఒప్పందాల మేరకు పనులు వేగంగా పూర్తి చేయాలని, జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల నుంచి అసంతప్తి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రహదారులు భవనాల శాఖ ఎస్ఈ వి శ్రీనివాసరావు, డిఈలు పాల్గొన్నారు.